# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 72 | శుక్రవారం 14, నవంబర్ 2025 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com




## వివాదం వీడింది

మంత్రిపై పరువు నష్టం కేసును ఉపసం హరించుకున్నట్లు నా గార్జున వెల్లడి

గతంలో నాగార్జున కుటుంబంపై కొండా సురేఖ వ్యాఖ్యలు

క్షమాపణలు చెబుతూ 'ఎక్స్' వేదికగా ట్వీట్

**హైదరాబాద్,నవంబర్ 13(ప్రజాస్వరం):**

తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై టాలీవుడ్ ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున క్రిమినల్ కేసును ఉపసంహరించుకున్నారు. మంత్రి తనకు, తన కుటుంబానికి క్షమాపణలు చెప్పినందున, ఆమెపై దాఖలు చేసిన పరువునష్టం దావాను ఉపసంహరించుకుంటున్నట్లు నాగార్జున తెలిపారు.గతంలో నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యలకు చింతిస్తున్నానని మిగతా 2లో



# పెట్టుబడిదారులకు అత్యుత్తమ గమ్యస్థానం

అంతర్జాతీయ నగరంగా హైదరాబాద్

అదే మా ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత

30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ

నగరంలో మెరుగైన వసతులు కల్పిస్తాం

ఢిల్లీ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్ 13(ప్రజాస్వరం):**

భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకునే ప్రపంచ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టి భరోసా ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, భద్రత, భౌగోళికంగా కేంద్ర స్థానంలో ఉన్న హైదరాబాద్ నగరం పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానమని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో జరిగిన అమెరికాభారత్ వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో (USISPF) పాల్గొన్న సీఎం, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ఆవిష్కరించి, రాష్ట్రంలోని మిగతా 2లో



## పగలు డాక్టర్.. సాయంత్రం టెర్రరిస్ట్..

### షహీన్ సయీద్ డబుల్ లైఫ్ బట్టబయలు

ఢిల్లీ ఎర్రకోట పేలుడు కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ షహీన్

జైషే మహమ్మద్ మహిళా విభాగానికి హెడ్‌గా నిఘా వర్గాల గుర్తింపు

సాయంత్రం 4 తర్వాతే తన 'అసలు పని' మొదలయ్యేదని వెల్లడి

దేశవ్యాప్తంగా 32 కార్లతో వరుస పేలుళ్లకు భారీ కుట్ర

టెర్రర్ కుట్రకు ఉపయోగించిన కార్లు షహీన్ పేరుతో ఉన్నట్టు నిర్ధారణ

**హైదరాబాద్,నవంబర్ 13(ప్రజాస్వరం):**

టెర్రర్ కుట్రకు ఉపయోగించిన కార్లు షహీన్ పేరుతో ఉన్నట్టు నిర్ధారణ ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల కేసు దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ షహీన్ సయీద్ పగలు వైద్యురాలిగా పనిచేస్తూ, సాయంత్రం కాగానే ఉగ్రవాద కార్యకలాపాల్లో మునిగి తేలేదని విచారణలో తేలింది. ప్రతిరోజూ సాయంత్రం 4 గంటలకు ఫరీదాబాద్‌లోని అల్‌ఫలా మెడికల్ సైన్సెస్ కాలేజీలో తన ఉద్యోగం ముగిశాకే, తన 'అసలు పని' మొదలవుతుందని షహీన్ తరచూ చెప్పేదని దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి.

ఎన్డీటీవీ కథనం ప్రకారం, షహీన్ ప్రవర్తన చాలా విచిత్రంగా ఉండేదని ఆమె సహోద్యోగి ఒకరు తెలిపారు. ఆమె ఎప్పుడూ తన వెంట ప్రార్థనలకు ఉపయోగించే తస్బీహ్ (జపమాల), హదీస్ పుస్తకాన్ని ఉంచుకునేదని, సంస్థ నిబంధనలను పాటించకుండా ఎవరికీ చెప్పకుండానే తరచూ బయటకు వెళ్లిపోయేదని పేర్కొన్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో సదరు మిగతా 2లో



## ఆ టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు నేనే కడతా

సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పదో తరగతి విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు చెల్లిస్తానని వెల్లడి

ఫీజును తన వేతనం నుంచి చెల్లిస్తానన్న కిషన్ రెడ్డి

ఈ మేరకు హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్ 13(ప్రజాస్వరం):**


కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు కిషన్ రెడ్డి ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బాటలో ఆయన కూడా విద్యార్థుల ఫీజులు చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన మిగతా 3లో

# ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక

ప్రజాకవి కాళోజీ నారాయణ రావు వర్ధంతి

ఆయనకు నివాళులర్పించిన మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత

అణచివేతను ఎదిరించిన గొప్ప తత్వం ఆయనదని ప్రశంస



**హైదరాబాద్,నవంబర్ 13(ప్రజాస్వరం):**

ప్రజాకవి, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత కాళోజీ నారాయణ రావు వర్ధంతి సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆయనకు ఘన నివాళులర్పించారు. కాళోజీ తెలంగాణ గడ్డ గర్వించదగ్గ కలం యోధుడని, ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ఓ సందేశాన్ని పోస్ట్ చేశారు. "ఒక్క సిరా చుక్క.. లక్ష మెదళ్లకు కదలిక అంటూ అక్షరాలను ఆయుధాలుగా చేసి, పాలకులపైకి ఎక్కుపెట్టిన తెలంగాణ తొలిపొద్దు కాళోజీ" అని కవిత తన పోస్టులో పేర్కొన్నారు. అణచివేత, అన్యాయం ఎక్కడ, ఏ రూపంలో ఉన్నా దానిని ధైర్యంగా ఎదిరించిన తత్వం ఆయనదని ప్రశంసించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, తెలంగాణ విముక్తి కోసం కాళోజీ చేసిన పోరాటాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. సామాన్య ప్రజల భాష, యాసలోనే వారి సమస్యలపై గళం విప్పి, తెలంగాణ విముక్తి కోసం నిరంతరం తపించిన మహనీయుడు కాళోజీ అని కవిత స్మరించుకున్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుడికి నివాళులు అర్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా కాళోజీ అందించిన స్ఫూర్తిని పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు.



## రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలి

ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం

ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని అధికారులకు ఆదేశం

కొత్త కాలనీలకు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలని సూచన

02

**హైదరాబాద్,నవంబర్ 13(ప్రజాస్వరం):**

నష్టాల్లో ఉన్న డిపోలను లాభాల్లోకి తెచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో మిగతా 2లో

లింబాద్రి గుట్ట, సిద్ధుల గుట్ట వద్ద

## పర్యాటక గెస్ట్ హౌజ్

నిజామాబాద్: గత ప్రభుత్వం వేలకోట్లు దండుకుంది

ప్రజల ఆస్తులను ధ్వంసం చేసి డబ్బులు దోచుకెళ్లారు

జిల్లాకు తొందరలోనే నిధులు, ఫ్యాక్టరీలు వస్తాయి

బోధన్‌లో త్వరలో పామాయిల్ ఫ్యాక్టరీ

లింబాద్రి గుట్ట, సిద్ధులగుట్ట దగ్గర పర్యాటక గెస్ట్‌హౌస్ కట్టబోతున్నాం. టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్



02

# నెక్స్‌ట్ అధికారం మనదే..

కేటీఆర్‌తో ప్రభాస్ పెద్దమ్మ కీలక వ్యాఖ్యలు!..

వివాహ వేడుకలో తారసపడ్డ కేటీఆర్, శ్యామలదేవి

"నెక్స్ట్ అధికారం మనదే" అన్న శ్యామలదేవి

ధన్యవాదాలు తెలిపిన కేటీఆర్



**హైదరాబాద్,నవంబర్ 13(ప్రజాస్వరం):**

"నెక్స్ట్ అధికారం మనదే" అని ప్రముఖ నటుడు ప్రభాస్ పెద్దమ్మ శ్యామలదేవి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. వీరిద్దరు ఒక వివాహ వేడుకలో కలుసుకున్నారు. ఆ సమయంలో శ్యామలదేవి ఈ వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ నగరంలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరైన శ్యామలదేవి బయటకు వస్తుండగా, కేటీఆర్ మిగతా 2లో

## లింబాద్రి గుట్ట, సిద్దుల గుట్ట వద్ద
# పర్యాటక గెస్ట్ హౌజ్

- లింబాద్రి గుట్ట, సిద్దుల గుట్ట వద్ద పర్యాటక గెస్ట్ హౌజ్
- నిజామాబాద్: గత ప్రభుత్వం వేలకోట్లు దండుకుంది
- ప్రజల ఆస్తులను ధ్వంసం చేసి డబ్బులు దోచుకెళ్లారు
- జిల్లాకు తొందరలోనే నిధులు, ఫ్యాక్టరీలు వస్తాయి
- బోధన్‌లో త్వరలో పామాయిల్ ఫ్యాక్టరీ
- లింబాద్రి గుట్ట, సిద్దులగుట్ట దగ్గర పర్యాటక గెస్ట్‌హౌస్ కట్టబోతున్నాం. టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్



**హైదరాబాద్,నవంబర్ 13(ప్రజాస్వరం):**

తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సాధనలో సోనియా గాంధీ చేసిన పాత్రను గుర్తు చేసుకుంటూ, "సోనియా మహా దేవత లేకపోతే ఈరోజు తెలంగాణ వచ్చేది కాదు" అని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

"గత ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు దండుకుంది. ప్రజల ఆస్తులను ధ్వంసం చేసి, నేతలు డబ్బులు దోచుకెళ్లారు. అయితే, మేము చేసిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నాం. సుదర్శన్ రెడ్డి ప్రభుత్వం సలహాదారు కాదు, ఆయన జిల్లా నుంచి వచ్చిన మంత్రి. నిజామాబాద్ జిల్లాకు మెడికల్ కాలేజీ తెప్పించిన ఘనత ఆయనదే" అని అన్నారు. "త్వరలో లింబాద్రి గుట్ట, సిద్దుల గుట్ట వద్ద పర్యాటక గెస్ట్ హౌజ్ నిర్మించనున్నాం. బోధన్‌లో త్వరలో పామాయిల్ ఫ్యాక్టరీ కూడా స్థాపించబడనుంది. పనీ చేసే వారికి గుర్తింపు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం" అని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ వైఖరిని విమర్శిస్తూ, "42% బీసీ రిజర్వేషన్ బిల్లు గురించి బీజేపీ ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్, అర్వింద్ నోరు మెదపడం లేదు. దేవుడు పేరు మీద ఓట్లు అడిగే నేతలకు ప్రజలు భవిష్యత్‌లో తగిన బుద్ధి చెబుతారు" అని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు.

# నెక్స్ట్ అధికారం మనదే..

మొదటిపేజీ తరువాయి

అక్కడికి చేరుకోవడంతో ఇరువురూ ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారు కొద్దిసేపు మాట్లాడుకున్నారు. శ్యామలదేవి "నెక్స్ట్ అధికారం మనదే" అని అనగా, కేటీఆర్ నమస్కరిస్తూ ధన్యవాదాలు తెలిపారు. గట్టిగా వినబడనప్పటికీ, వీడియోలో మూడో సెకనులో ఆమె ఈ వ్యాఖ్యలు స్పష్టంగా వినబడుతున్నాయి. కేటీఆర్ ఆమెను... లోనికి వస్తున్నారా (వివాహ వేడుకకు) లేక వెళుతున్నారా? అని అడగగా, తాను వెళ్లి వచ్చానని శ్యామలదేవి సమాధానమిచ్చారు. అనంతరం, అమ్మానాన్నతో సహా అందరినీ అడిగినట్లు చెప్పండని కేటీఆర్‌తో ఆమె అన్నారు. తర్వాత ఇరువురు కలిసి మీడియా ఫోటోగ్రాఫర్లకు పోజులిచ్చారు.



# చైనాకు ప్రత్యామ్నాయం తెలంగాణనే

మొదటిపేజీ తరువాయి

అవకాశాలను వివరించారు.

దేశంలోనే అత్యధిక యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో తెలంగాణ దూసుకుపోతోందని రేవంత్ రెడ్డి తెలిపారు. గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో సహా ఏ పార్టీ అధికారంలో ఉన్నా, పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు సంపూర్ణ మద్దతు ఇచ్చిందని, ఈ విషయంలో రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వం ఉందని ఆయన గుర్తుచేశారు. అందుకే భారత్‌లో పెట్టుబడులకు హైదరాబాద్‌ను ముఖద్వారంగా చూడాలని ఆయన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు.

మహిళా సాధికారత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, అత్యున్నత జీవన ప్రమాణాలతో హైదరాబాద్‌ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దడమే తన ప్రథమ ప్రాధాన్యత అని సీఎం వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న పలు కీలక ప్రాజెక్టుల గురించి ఆయన ప్రస్తావించారు. 30 వేల ఎకరాల్లో నిర్మించతలపెట్టిన 'భారత్ ఫ్యూచర్ సిటీ' దేశంలోనే ఒక నూతన నగరంగా నిలుస్తుందన్నారు. మూసీ నది పునరుజ్జీవనం పూర్తయితే లండన్, దుబాయ్, టోక్యో నగరాల తరహాలో హైదరాబాద్‌లో నైట్ ఎకానమీ కొత్త రూపు సంతరించుకుంటుందని తెలిపారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులతో పాటు 'చైనా ప్లస్ వన్' మోడల్‌కు ప్రపంచవ్యాప్త సమాధానం తెలంగాణనే అవుతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కొన్ని ఆసక్తికరమైన ప్రతిపాదనలు చేశారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్ వంటి ప్రఖ్యాత ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే, గ్లోబల్ సౌత్ దేశాల విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని అన్నారు. అదేవిధంగా, హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే సంప్రదాయాన్ని మార్చి, గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి గ్లోబల్ కంపెనీల పేర్లను పెడతామని ఆయన చేసిన ప్రకటన



సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగానికి, ఆయన ఆవిష్కరించిన విజన్‌కు అంతర్జాతీయ వ్యాపార వర్గాల నుంచి విశేష స్పందన లభించింది. టెక్ దిగ్గజం, సిస్కో మాజీ సీఈఓ జాన్ చాంబర్స్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ చాలా సాహసోపేతంగా, స్పష్టంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు ఎంతో ప్రేరణ కలిగించాయి" అని ప్రశంసించారు. సీఎం ఆహ్వానం మేరకు డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే 'తెలంగాణ రైజింగ్' గ్లోబల్ సమ్మిట్‌కు అత్యధిక సభ్యులతో హాజరవుతామని, తెలంగాణ విజన్‌ను దగ్గరగా చూసేందుకు ఆసక్తిగా ఉన్నామని USISPF అధ్యక్షుడు డా. ముఖేష్ ఆఘి తెలిపారు.

# పగలు డాక్టర్.. సాయంత్రం టెర్రరిస్ట్..

మొదటిపేజీ తరువాయి

విద్యాసంస్థ, షహీన్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించింది.



పాకిస్థాన్‌కు చెందిన జైషే మహమ్మద్ (JeM) ఉగ్రవాద సంస్థ మహిళా విభాగానికి షహీన్ హెడ్‌గా పనిచేస్తున్నట్టు నిఘా వర్గాలు గుర్తించాయి. లక్నో నివాసి అయిన షహీన్‌ను సోమవారం అరెస్ట్ చేసిన కొన్ని గంటల్లోనే, ఉమర్ మహమ్మద్ అనే మరో ఉగ్రవాది ఎర్రకోట వద్ద పేలుడు పదార్థాలతో నింపిన హ్యుందాయ్ ఐ20 కారుతో ఆత్మాహుతికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. గతంలో షహీన్ కాన్పూర్ మెడికల్ కాలేజీ, కన్నౌజ్ మెడికల్ కాలేజీలలో ఫార్మాకాలజీ విభాగాధిపతిగా కూడా పనిచేసింది. ఈ కేసులో షహీన్‌కు ముందే డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ ఆదిల్ అహ్మద్‌లను అరెస్ట్ చేయడం 'వైట్ కాలర్ టెర్రరిజం' కోణాన్ని తెరపైకి తెచ్చింది. ఉగ్రకుట్రకు ఉపయోగించిన రెండు కార్లను షహీన్ పేరు మీదే గుర్తించారు. అసాల్ట్ రైఫిల్, బుల్లెట్లు లభించిన మారుతీ స్విఫ్ట్ డిజైర్ కారును షకీల్ వాడగా, బాంబు డెలివరీ కోసం సిద్ధం చేసిన మారుతీ బ్రెజాను షహీన్ స్వయంగా నడిపేదని అధికారులు తెలిపారు. దేశ రాజధాని సహా పలు ప్రాంతాల్లో వరుస పేలుళ్లకు ఈ ముఠా భారీ ప్రణాళిక రచించినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఏకంగా 32 కార్లను సిద్ధం చేసినట్లు సమాచారం. బుధవారం మరో ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పేలుడు పదార్థాల రవాణాకు దీన్ని వాడినట్లు ఫోరెన్సిక్ పరీక్షల్లో తేలింది. ఈ కుట్ర వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు సంస్థలు విచారణను ముమ్మరం చేశాయి.



# ఆ టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు నేనే కడతా

మొదటిపేజీ తరువాయి

విడుదల చేశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరి పరీక్ష ఫీజులను తన వ్యక్తిగత వేతనం నుంచి చెల్లిస్తానని ఆయన స్పష్టం చేశారు. పేద విద్యార్థుల విద్యకు ఆర్థికపరమైన ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశంతో, అంత్యోదయ స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయమై ఆయన హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు ఒక లేఖ రాశారు. నియోజకవర్గంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులెందరు ఉన్నారో, ఎంత మొత్తం అవసరమో తెలియజేయాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. వారం రోజుల క్రితం కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ కూడా తన నియోజకవర్గంలోని పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజును తానే చెల్లిస్తానని ప్రకటించిన విషయం విదితమే. ఈ మేరకు ఆయన సంబంధిత జిల్లాల కలెక్టర్లకు లేఖలు రాశారు.

## ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు
# మార్గాలు అన్వేషించాలి

మొదటిపేజీ తరువాయి



నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొత్త కాలనీలకు రూట్‌లు పెంచే విషయమై అధ్యయనం చేయాలని సూచించారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని అన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆరాంఘర్ బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని అన్నారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

# కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున

మొదటిపేజీ తరువాయి

మంత్రి కొండా సురేఖ నిన్న సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. నాగార్జునను, ఆయన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని కానీ, వారి పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించాలని కానీ తన ఉద్దేశం కాదని ఆమె పేర్కొన్నారు. నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు జరిగి ఉంటే అందుకు చింతిస్తున్నానని, తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని ఆమె తెలిపారు.





# అండర్ 17 ఫుట్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక

**మెదక్ నవంబర్ 13 (ప్రజా స్వరం)**

రాష్ట్ర స్థాయి అండర్ 17 ఫుట్ బాల్ పోటీలకు జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ నెల 14 నుంచి రాష్ట్ర స్థాయి అండర్ 17 ఫుట్ బాల్ టోర్నెంట్ ప్రారంభం కానుంది. మెదక్ కు చెందిన గోదాల వరుణ్, రాహుల్ లు ఎంపికైన క్రీడాకారులు గురువారం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ను కలిశారు. క్రీడాకారులకు టోర్నమెంట్ జెర్సీ నీ అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. వీరి వెంట ఉమ్మడి జిల్లా ఎస్ జీ ఎఫ్ సెక్రెటరీ నాగరాజు, ప్రకాష్ తో పాటు అకాడమీ సభ్యులు చైతన్య, వినయ్ కుమార్ ఉన్నారు.




# మాసాయిపేట: ఊర్లోకి వెళ్లేది ఎట్లా.!

**మాసాయిపేట నవంబర్ 13( ప్రజాస్వరం) :**

మెదక్ జిల్లా మసాయిపేట గ్రామంలోకి వెళ్లేందుకు ప్రజలకు అవస్థలు తప్పడం లేదు రైల్వే లైన్ కిందనిర్మించిన మూడు అండర్ పాస్ లు కూడా నిరుపయోగంగా మారాయి. ఒకటి అసంపూర్తిగా ఉంటే, మరొకటి నీటితో నిండి వుంది. ఇంకొకటి దెబ్బతిన్న రోడ్డుతో వుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి ప్రజలకు ఇక్కట్లు తప్పించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.





# స్థలాలు లేని అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

- **గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి.గౌతం**

**వికారాబాద్, నవంబర్ 13(ప్రజా స్వరం ):**

స్వంత స్థలాలు లేని అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించేందు చర్యలు తీసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపు తదితర అంశాలపై ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఇంజనీయర్లు, విద్యుత్తు శాఖ అధికారులతో గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతం మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతి ఒక్కరికి ఇళ్లు కలిగి ఉండడం ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమన్నారు. జిల్లాలో 12 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినప్పటికీ, లబ్ధిదారుల్లో గృహ నిర్మాణానికి ఖర్చు ఎక్కువ అవుతుందనే భయంతో పనులు మొదలు పెట్టడం లేదని తెలుపుతూ తక్కువ ఖర్చులో ఇంటి నిర్మాణం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యి ఇల్లు నిర్మాణానికి స్తోమతలేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఇందిరమ్మ కమిటీలు ప్రత్యేక చొరవ తీసుకొని ఇళ్లు నిర్మించుకునేలా అధికారులు చొరవ చూపాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటికీ పూర్తయిన, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను పూర్తిగా స్వంత స్థలం లేని అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మా5పాడుతూ... జిల్లాలో ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ కాని వాటికి పనులు మొదలయ్యేలా అదిరే అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మంజూరు అయిన ఇండ్లు నిర్మించుకోనట్లయితే ఇండ్లు రద్దు అవుతాయని ఆయన తెలిపారు. ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు ఖర్చు తగ్గే విధంగా ఇటుకలు తయారు చేసే యాజమాన్యాలకు లాభార్జితంతో కాకుండా తక్కువ ధరకు లబ్ధిదారుని అందించాలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి, డీఆర్డిఓ శ్రీనివాస్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్నసాగర్‌లో అదృశ్యమైన కూలీ ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల ఆవేదన

**దౌల్తాబాద్, నవంబర్ 13 (ప్రజా స్వరం)**



మల్లన్నసాగర్ ప్రాజెక్టు సెంట్రింగ్ పనుల కోసం వచ్చిన ఓ కూలీ అదృశ్యమైన ఘటన దౌల్తాబాద్ మండలంలో వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కోయగూడ గ్రామానికి చెందిన ఆలం శ్రీనివాస్ (59) తండ్రి సూరయ్య,కోయ, వృత్తి: కూలీ మల్లన్నసాగర్ ప్రాజెక్టులో సెంట్రింగ్ పనులు చేసేందుకు వచ్చారు. 2023 మే 2న ప్రాజెక్టు పనికి చేరిన శ్రీనివాస్, ఒకరోజు ఆరోగ్యం బాగాలేదని చెప్పి విశ్రాంతి గదిలోనే విశ్రాంతి తీసుకుంటానని తోటి కూలీలైన ప్రశాంత్ మరియు పొట్టిలకు తెలిపాడు. వారు పనికి వెళ్లి సాయంత్రం 7 గంటలకు తిరిగి వచ్చినప్పుడు రూమ్‌లో శ్రీనివాస్ కనిపించలేదు. తోటి కూలీలు చేసిన వెతుకులాట ఫలించకపోవడంతో విషయం కుటుంబ సభ్యులకు తెలిపారు. వారు కూడా గాలించినప్పటికీ ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో శ్రీనివాస్ భార్య ఆలం బొందక్క తొగుట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్ హెచ్ ఓ తొగుట కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. అదృశ్యుడైన శ్రీనివాస్ గురించి ఎవరైనా సమాచారం తెలిసిన వారు తొగుట పోలీస్ స్టేషన్ నంబర్ 8712667465 లేదా ఎస్ హెచ్ ఓ తొగుట మొబైల్ నంబర్ 8712667343ను సంప్రదించవలసిందిగా పోలీసులు విజ్ఞప్తి చేశారు.



# బ్యాంకు సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి

- **స్వర్ణ నిధి డిపాజిట్ పాలసీ తో అధిక వడ్డీ పొందవచ్చు**
- **ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,డిసిసిబి బ్యాంకు మేనేజర్ వెంకటేష్**

**మిరుదొడ్డి , నవంబర్ 13 (ప్రజాస్వరం) :**

బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మెన్ బక్కి వెంకటయ్య ,అక్బర్ పేట భూంపల్లి డిసిసిబి బ్యాంకు మేనేజర్ వెంకటేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని డిసిసిబి బ్యాంకులో స్వర్ణ నిధి కరపత్రాన్ని మహిళా సంఘ సభ్యులు ఖాతాదారులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంకు ద్వారా రుణాలు తీసుకొని సకాలంలో చెల్లిస్తే లబ్ధిదారులకు అనేక సౌకర్యాలు కలిగి ఉన్నాయన్నారు. బ్యాంకు ద్వారా రుణం పొందుతారని అన్నారు. చిన్న, సన్నకారి రైతులకు బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు, ఖాతాదారులు మహిళలు సద్విని చేసుకోవాలన్నారు. బ్యాంకులో పొదుపు భద్రతను నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసిసిబి బ్యాంకు ద్వారా స్వర్ణ నిధి డిపాజిట్ స్కీమ్ నవంబర్ 1 నుండి నవంబర్ 30 వరకు ఈ యొక్క అవకాశం కలిగిందన్నారు. ఖాతాదారులకు డిపాజిట్లు మరియు గోల్డ్ లోన్, జీవనజ్యోతి, వ్యవసాయ రుణాలు, వాహనాల రుణాలు, పంట రుణాలతో పాటు తక్కువ వడ్డీతో బ్యాంకు ద్వారా రుణాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. స్వర్ణా నిధి డిపాజిట్ 444 రోజుల ఫిక్స్ డిపాజిట్ పై అత్యధిక వడ్డీని అందించడం జరుగుతున్నారు. ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో గృహ రుణాలు స్వదేశీ మరియు విదేశీ విద్యార్థులు వాహన రుణాలు మహిళా సంఘాల రుణాలను ఖాతాదారులకు బ్యాంకు ద్వారా అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వడం జరుగుతుందని సూచించారు. డిపాజిట్లపై ఆదిత్యంగా 8.25% వడ్డీ సీనియర్ సిటిజన్ కు అందించడం జరుగుతున్నారు బంగారం పై ఆధ్యాత్మికంగా గ్రామ కు,7200 నుండి 7400 రుణం ఇవ్వడం జరుగుతుందన్నారు.ఖాతాదారులు ఆర్డి స్కీం లో చేరండి అధిక వడ్డీ పొందండి అని అన్నారు .ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు ఖాతాదారులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అమరవీరుల స్తూపం నిర్మాణ కరపత్రం విడుదల

**మెదక్ నవంబర్ 13 (ప్రజా స్వరం)**



మెదక్ పట్టణంలోని గుల్షన్ క్లబ్ లో గురువారం ఉమ్మడి మెదక్ జిల్లా అమరవీరుల స్మారక కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అమరవీరుల స్మారక కమిటీ జిల్లా కన్వీనర్ శివ రాజు, కో కన్వీనర్ మేకల రాములు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో పీడిత పాలకుల దోపిడి నుంచి ప్రజలు విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసిన త్యాగ దనుల జ్ఞాపకార్థం ఈ నెల 17 న సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామంలో అమరవీరుల స్తూపం నిర్మాణ ప్రారంభ కార్యక్రమం స్మారక సభ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అమరవీరులను స్మరించుకోవడం జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రతీ ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ శివరాజ్, కోకన్వీనర్ మేకల రాములు, రమేష్, శ్రీను, సాయి, స్వామి, రమేష్, గోపాల్, వెంకటేశం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# ధారూర్ మెథడిస్ట్ జాతరలో బాంబ్ డాగ్ స్క్వాడ్ తనిఖీలు: జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి

**వికారాబాద్, నవంబర్ 13(ప్రజా స్వరం):**

వికారాబాద్ జిల్లా ధారూర్ సమీపంలో ఈ నెల 11న ప్రారంభమై 16 వరకు జరుగుతున్న ప్రసిద్ధ మెథడిస్ట్ జాతరకు వచ్చే భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు, ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా జిల్లా బాంబ్ డిటెక్టివ్ , ఈడిస్పోజల్ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్ టీమ్ అధికారులు జాతర ప్రాంగణంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి భద్రతను పటిష్టం చేయడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా అనుమానస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినా, వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# మాలల రణభేరి మహాసభ విజయవంతం చేయాలి

- **మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు,మండల అధ్యక్షుడు సునీల్ కుమార్**

**దుబ్బాక , నవంబర్ 13 (ప్రజాస్వరం) :**

ఈ నెల 23 వ తేదిన హైదరాబాద్ లోని నిర్వహించే మాలల రణభేరి మహాసభను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాకనాటి రాజు,మండల అధ్యక్షుడు సునీల్ కుమార్ పిలుపు నిచ్చారు.మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్యమాల, రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లుమాలల పిలుపు మేరకు గురువారం దుబ్బాక లో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద " మాలల రణభేరి మహాసభ " కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాకనాటి రాజు, మండల అధ్యక్షుడు సునీల్ కుమార్ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ ను ప్రభుత్వం వెంటనే ఉపసం హరించుకోవాలి, రోస్టర్ పాయింట్లు కేటాయింపును సమీక్షించి జీవో 99ను సవరించి మాలలతో 25కులాలకు న్యాయం చేయాలని అన్నారు. మాలల కార్పొరేషన్ కు వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు సంఘం గౌరవ అధ్యక్షుడు కాల్వ లింగం, ఆస్కా రాజు, పల్నాటి రాజు ,నిరటి నర్సింలు, అస ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ లోక్అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

- **రాజీ మార్గమే.. రాజ మార్గం! రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీ పడవచ్చు**
- **జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి.**

**వికారాబాద్, నవంబర్ 13(ప్రజా స్వరం):**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్అదాలత్ అనేది ఒక మంచి అవకాశం, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నమోదైన, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న, రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో కక్షిదారులు రాజీపడేలా లోక్ అదాలత్ దోహదపడుతుందని, ఈ నెల 15 వ తేది వరకు జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులకు సూచించడం జరిగింది. రాజీ పడదగిన కేసులు, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితం సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాల సమ్మతితో రాజీకి కుదుర్చుకోవడానికి అవకాశం ఉంటుంది అన్నారు. సైబర్ నేరాలకు సంభందించి, బాధితులు కోల్పోయిన డబ్బులు త్వరగా భాదితులకు అందే విధంగా చూడాలని, 25 వేల రూపాయల కంటే తక్కువ డబ్బు కోల్పోయిన కేసులలో లోక్అదాలత్ ద్వారా ఫిర్యాదు చేసుకొని, ఎఫ్ఐఆర్ లేకుండానే రీఫండ్ ప్రక్రియా చేసుకోవచ్చని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతం అయ్యేలా అధికారుల నుండి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరు భాధ్యత యుతంగా వ్యవహరించి, రాజీ పడదగిన అన్ని కేసులలో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి, వీలైనన్ని ఎక్కువ కేసులు రాజీపడేలా చూడాలన్నారు. జాతీయ లోక్అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం జరుగుతుందని అవగాహన కల్పించాలని సూచించడం జరిగింది.

# మద్యం సేవించి వాహానాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

- **రాయపోల్ ఎస్ఐ కుంచం మానస.**

**దౌల్తాబాద్ నవంబర్ 13 ప్రజాస్వరం**



వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస అన్నారు. రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తిమ్మక్ పల్లి గ్రామ సమీపంలో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. కారు నడిపే వాహనదారులు సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని తెలిపారు. అలాగే మద్యం సేవించి వాహానాలు నడిపితే పదివేల జరిమానా లేదా జైలుకు పంపించడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. దానిలో భాగంగానే వాహనాల తనిఖీలలో చిన్నమాసాన్ పల్లి గ్రామనికి చెందిన సోక్కం ప్రశాంత్ అనే వ్యక్తీ మద్యం సేవించి వాహనం నడుపుతున్నాడు. అతడిని డ్రంక్ అండ్ డ్రైవ్ బ్రీత్ ఏనలైజర్ పరీక్షించగా మద్యం సేవించినట్టు రిపోర్టు వచ్చింది. ప్రశాంత్ పై కేసు నమోదు చేసి గజ్వేల్ కోర్టు మేజిస్ట్రేట్ స్వాతి ముందు హాజరు పరచగా, ప్రశాంత్ కు 3 రోజుల జైలు శిక్ష కరారు చేయడమైందని ఎస్ఐ తెలిపారు.



# డీజీపీ చేతుల మీదుగా పీఆర్ ఓకి ప్రశంస పత్రం

**రామాయంపేట. 13:(ప్రజాస్వరం)**

మెదక్ జిల్లా పోలీస్ పీఆర్తో రమేష్ రెడ్డి డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. తెలంగాణ పోలీస్ సురక్ష ఆధ్వర్యంలో సిటీ పోలీస్ శిక్షణ కేంద్రంలో 3 రోజుల పాటు జరిగిన శిక్షణ శిబిరంలో రమేష్ రెడ్డి పాల్గొని, ఉత్తమ ప్రతిభ చూపారు. ఆయనను ఎస్పీ శ్రీనివాస్ రావు అభినందించారు.




# జవహర్ నగర్ లో బీసీ సంఘం ఛలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

**జవహర్ నగర్, నవంబర్ 13, ప్రజాస్వరం:**

తెలంగాణ ఎం బి సి సంక్షేమ సంఘం అధ్వర్యంలో గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజి నగర్ అంబేద్కర్ చౌరస్తా లో లో డిసెంబర్ 10 న ఛలో ఢిల్లీ వాల్ పోస్టర్ సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ మోహన్ బైరాగి, ఎం బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోగికార్ సుధాకర్, విశ్వకర్మ,రజక నాయి బ్రాహ్మణ,బెస్త, పద్మశాలి వంశారాజ్,ఆరెకటిక తదితర కుల సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీల ఐక్యవేదిక అడక్ కమిటీగౌరవ సలహాదారులు,తాటికొండ శ్రీరాములు, బీసీల ఐక్యవేదిక కన్వీనర్లు, మారోజు సోమాచారి, వజ్రోజు వెంకటాచారి, పాక దేవేందర్, రేగోటి సురేష్, కేకే చారి, శనివగరం నరసింహ,యాకచారి, రాజుయాదవ్, నర్రా మహేష్,తదితరులు పాల్గొన్నారు.



# గోడ కూల్చిన వ్యక్తుల పై కేసు నమోదు

**దౌల్తాబాద్ నవంబర్ 13 ప్రజాస్వరం**


నూతనంగానిర్మించుకుంటున్న ఇంటి గోడలను కొందరు వ్యక్తులు కూల్చివేసిన వారిపై కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ముంగిస్ పల్లి ఎస్సీ కాలనీలో మన్నె రేణుక రమేష్ దంపతులకు ప్రభుత్వం నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు కాగా ఇటీవల నిర్మాణ పనులు చేపట్టారు. అట్టి నిర్మాణం 347/అ/3 సర్వే నెంబర్ లో 3 గుంటలు, 347/అ సర్వే నెంబర్ లో 3 గుంటలు మొత్తం 6 గంటల విస్తీర్ణం గల వారి సొంత భూమిలో ఇంటి నిర్మాణం చేపడుతున్నారు. అదే గ్రామానికి చెందిన మన్నె నర్సయ్య కుమారులు బాల సాయి, కిషోర్ తో పాటు స్వీటీ, సాయి, లక్ష్మి, రేఖ, యాదమ్మ, మరి కొంతమంది కలిసి ఇంటి పై దాడి చేసి నిర్మాణంలో ఉన్న గోడలను కూల్చివేసి 4 సీసీ కెమెరాలను పూర్తిగా ధ్వంసం చేశారు. అలాగే మన్నె రేణుక రమేష్ దంపతులపై బూతులు తిడుతూ దాడికి పాల్పడ్డారు. వెంటనే బాధితులు మన్నే రేణుక రమేష్ దంపతులు పోలీసులను సంప్రదించి పైన తెలిపిన ఆరుగురు వ్యక్తులతో మాకు ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేయగా సదరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస తెలిపారు.



# రికార్డులను పరిశీలించిన డిపిఎం యాదయ్య

**నిజాంపేట.13:(ప్రజాస్వరం) :**

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని విక్రయించాలని డిపిఎం యాదయ్య అన్నారు. నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. 48 గంటలలో రైతుల ఖాతాలో డబ్బులు జమవుతాయని పేర్కొన్నారు. అకాల వర్షాలు ఎప్పుడు సంభవిస్తాయో తెలియదు కాబట్టి రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం అశోక్, సీసీ వెంకటరాజం, రవీందర్, నిర్వాహకులు బురాని మంగమ్మ, వాణి, రజిత రైతులు ఉడేపు మహేష్, అందే స్వామి, పిట్ల రమేష్ తదితరులు ఉన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన జల్లిపల్లి బ్రహ్మాం

**దౌల్తాబాద్, నవంబర్ 13 (ప్రజాస్వరం)**

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో సుందర సత్సంగ్ సభ్యులు రామ గౌని యాదలక్ష్మి రామ గౌడ్ - చిన్న కుమార్తె అమల ఉపాధ్యాయురాలి వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ వేడుక దౌల్తాబాద్ వీఆర్ఆర్ గార్డెన్‌లో భక్తి, ఆనందాల నడుమ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుందర చైతన్య ఆశ్రమ యువజన సంఘ సభ్యులు, ఆధ్యాత్మిక ప్రసంగకులు డాక్టర్ ఉపాధ్యాయ రత్న జల్లిపల్లి బ్రహ్మాం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బ్రహ్మాం మాట్లాడుతూ — వివాహం అనేది జీవితంలో పవిత్రమైన బంధం, దంపతులు పరస్పర విశ్వాసం, ప్రేమ, సహనం ఆధారంగా గృహస్థాశ్రమాన్ని సాఫల్యవంతం చేయాలని, సత్సంగ్ మార్గంలో సాగుతూ సదాచార జీవన విధానంతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వేదికను సుందరంగా అలంకరించి, భక్తి గీతాలతో, సత్సంగ్ సభ్యుల ఆధ్యాత్మిక సందేశాలతో వాతావరణం పావనంగా మారింది. సత్సంగ్ సభ్యులు వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ వేడుకలో దౌల్తాబాద్ సుందర సత్సంగ్ సభ్యులు శ్రీనివాస్, పబ్బ ప్రభాకర్, బాబా, శంభు లింగం, జనార్దన్ రెడ్డి, ఆడపు ఎల్లయ్య, డాక్టర్ కిషన్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా సాగడానికి సత్సంగ్ సభ్యులు కృషి చేశారు.

ప్రజాస్వరం PRAJASWARAM తెలుగు దినపత్రిక
14.11.2025
మంగళవారం | హైదరాబాద్
www.prajaswaramdaily.com




# సైబర్ నేరాల బారిన పడొద్దు
## రాజగోపాలపేట ఎస్ఐ వివేక్

**సిద్దిపేట, (ప్రజాస్వరం) :**
బద్దిపడగ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాల పై రాజగోపాలపేట ఎస్ఐ వివేక్, సిద్దిపేట షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వివేక్ మాట్లాడుతూ. షీటీమ్ యొక్క ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన సైబర్ నేరాల గురించి సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100,, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 , స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ పద్మ, ఉపాధ్యాయులు,సిద్దిపేట షీటీమ్ సిబ్బంది ఏఎస్ఐ కిషన్, కానిస్టేబుల్ ప్రవీణ్, మహిళా కానిస్టేబుల్ రజిని, మమత పాల్గొన్నారు.



# బెల్ట్ షాపుల పై ఆకస్మిక దాడులు

**జగదేవ్ పూర్:నవంబర్ 14,(ప్రజాస్వరం)**
మండలం తీగుల్ గ్రామంలో బెల్ట్ షాపులపై దాడులు నాలుగు కేసులు నమోదు గురువారం తీగుల్ గ్రామంలో గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి,ఎస్సై కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో బెల్ట్ షాపులపై ఆకస్మిక దాడులు చేసిన జగదేవ్పూర్ మొత్తం 25 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని నలుగురు పైన కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అక్రమంగా మద్యం విక్రయిస్తే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# వృద్ధుల గౌరవ జీవనానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు

- **జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి**

**వనపర్తి,నవంబర్ 13 (ప్రజాస్వరం):**
వృద్ధులు సమాజంలో గౌరవంగా జీవించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని జిల్లా సంక్షేమ అధికారి కె.సుధారాణి అన్నారు. గురువారం మహిళా,శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల భాగంగా “వృద్ధుల హక్కుల పై అవగాహన సదస్సు” నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సుధారాణి వృద్ధుల హక్కులు, పోషణ,రక్షణ,ఆరోగ్యం ,కనీస అవసరాల గురించి వివరించారు. వృద్ధుల గౌరవ జీవనానికి ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని చెప్పారు. అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా నవంబర్ 15న పాలిటెక్నిక్ కాలేజీ నుండి బాలుర కాలేజీ వరకు హక్కుల అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 17న జిల్లా రెవెన్యూ అధికారి అధ్యక్షతన వృద్ధుల హక్కుల చట్టాలపై అవగాహన సదస్సు, నవంబర్ 18న గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు,నవంబర్ 19న జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా జరుపనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వయోవృద్ధుల కమిటీ సభ్యులు ఎం.ఏ.సత్తార్,నారాయణరెడ్డి, శ్రీనివాసులు,చిన్నమ్మ థామస్, సిడిపిఓలు లక్ష్మమ్మ, అజీరా బేగం, బాలేశ్వరి,సూపర్వైజర్లు మరియు జిల్లా వ్యాప్తంగా వృద్ధులు పాల్గొన్నారు.




# బీసీలకు చట్టసభలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**రామాయంపేట. 13:(ప్రజా స్వరం)**
మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్మ పోరాట దీక్ష చేపట్టారు. బీసీలకు చట్టసభలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ దీక్ష చేపట్టారు. మెదక్ చౌరస్తా వద్ద చేపట్టిన దీక్ష శిబిరంలో పెద్ద ఎత్తున బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. జనాభా ప్రాతిపదికన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ అమలు చేసిన అనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మెట్టు గంగారం, బీసీ జేఏసీ చైర్మన్ పట్నం చంద్రశేఖర్,పోచమ్మల గణేష్, పచ్చంటి రాము, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, సుంకోజు దామోదర్, సిద్ది రాములు, అల్లాడి వెంకటి, తదితరులు పాల్గొన్నారు




# విద్యార్థులకు ఉత్సాహం నింపిన మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు

**దౌల్తాబాద్ నవంబర్ 13 (ప్రజాస్వరం)**
జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి ప్రత్యేక తరగతులను దౌల్తాబాద్ మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి కృషి, క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఇది విద్యార్థుల జీవితంలో మొదటి మెట్టు కావడంతో 100% ఉత్తీర్ణత సాధించి మండలానికి గౌరవం తీసుకురావాలని ప్రోత్సహించారు. అలాగే పరీక్షల్లో సమయపాలన, ప్రశ్నపత్రం విశ్లేషణ వంటి అంశాలపై విద్యార్థులకు మెలకువలు తెలియజేశారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.అనిల్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ విష్ణుకుమార్, ఉపాధ్యాయులు సంజీవ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం. దేవేందర్ రెడ్డి

**రామయంపేట. 13:(ప్రజా స్వరం)**
శ్రీ ఏడుపాయల దేవస్థానం ప్రధాన అర్చకులు రావికోటి శంకర్ శర్మ కుమార్తె సారిక వివాహం పార్థుతో మెదక్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో గురువారం ఘనంగా జరిగింది.ఈ వివాహానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం. దేవేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వీరి వెంట మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలగౌడ్, మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు సోములు,నాయకులు గంగా రెడ్డి, కాశినాథ్ రావు,అంటోని, శంకర్ గుప్తా,రఘురామ్, వివిధ మండలాలు నాయకులు తదితరులు ఉన్నారు.



## తవణంపల్లి తెదేపా కన్వీనర్ గా వెంకటేష్ చౌదరిని ప్రమాణ స్వీకారం చేయించిన పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్

**తవణంపల్లి,నవంబర్ 13(ప్రజాస్వరం):**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం పరిధిలోగల సి డి ఎం కళ్యాణమండపం నందు గురువారం మధ్యాహ్నం 12:30 గంటలకు తవణంపల్లి మండల కన్వీనర్ వెంకటేష్ చౌదరిని పూతలపట్టు నియోజవర్గం శాసనసభ్యులు డాక్టర్ కలిగిరి మురళీమోహన్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం తవణంపల్లి మండల కన్వీనర్ గా వెంకటేష్ చౌదరి ప్రమాణ స్వీకారం చేశారు. కార్యకర్తల మధ్య తవణంపల్లి కన్వీనర్ వెంకటేష్ చౌదరి నీ ఘనంగా పూలమాలలు వేసి దుస్సాల్వతో సత్కరించారు.ఈ సందర్భంగా వెంకటేష్ చౌదరి మీడియాతో మాట్లాడుతూ మండల పరిధిలోని నాయకులకు, కార్యకర్తలకు,అభిమానులకు, ఎప్పటికీ రుణపడి ఉంటామని వారు తెలిపారు.తాము ఇంత ఉన్నత స్థాయికి రావడానికి కారణమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్,పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలిగిరి మురళీమోహన్ కు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ, 40 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక్కరు వెన్నంటే ఉండి పార్టీ అభివృద్ధి కార్యక్రమాల పట్ల అందరూ ఆకర్షితులై ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ జడ్పిటిసిలు ఎంపిటిసిలు సర్పంచులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదిబాట్ల మున్సిపాలిటీలో ఏసీబీ దాడులు

- **టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వరప్రసాద్ ఎర్రహస్తం**

**ఆదిబట్ల,నవంబర్ 13 (ప్రజాస్వరం):**

రంగారెడ్డి జిల్లా ఆదిబట్ల మున్సిపల్ కార్యాలయంలో గురువారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సోదాలు నిర్వహించారు.టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ (టీపీఓ) వరప్రసాద్ 75 వేల రూపాయల లంచం స్వీకరిస్తూ ఏసీబీ వలలో చిక్కాడు.వివరాల్లోకి వెళ్తే ఆదిబాట్లలో నివసించే ఆనంద్ అనే వ్యక్తి తన గృహనిర్మాణానికి మున్సిపల్ పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు.పర్మిషన్ మంజూరుకు టీపీఓ వరప్రసాద్, అతని సహాయకుడు వంశీ లంచం డిమాండ్ చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించగా,వారి సూచనల మేరకు బుధవారం సాయంత్రం 75 వేల రూపాయలు ఇచ్చే సమయంలో వరప్రసాద్‌ను ఏసీబీ అధికారులు ఎర్రహస్తం పట్టుకున్నారు.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సోదాలు జరిపింది. పలు పత్రాలు, ఆధారాలను సీజ్ చేసినట్లు సమాచారం. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో ఆదిబాట్ల మున్సిపల్ సిబ్బందిలో ఒక రకమైన ఆందోళన నెలకొంది.స్థానికులు అధికారులు అవినీతి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టం చేయాలి

- **ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ**

**వలిగొండ,నవంబర్ 13(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం బీసీలకు విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలో42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వలిగొండ మండల కేంద్రంలో గురువారం బీసీ సంఘం జిల్లా నాయకుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్షను చేపట్టారు.ఈ దీక్షా శిబిరానికి అఖిలపక్ష పార్టీ లు ,వివిధ కుల సంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలన్నారు.రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.బీసీలకు న్యాయమైన డిమాండ్ 42 శాతం రాజకీయ,ఉద్యోగ భద్రత కు రిజర్వేషన్ల అమలుకై పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య,బి.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్, మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, టి యు జేఏసీ రాష్ట్ర నాయకులు గాజుల యాదగిరి,డి.ఎస్.పి జిల్లా నాయకులు రాకేష్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్,గంధమల్ల శ్రీనివాస్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి ఆరో వార్డు అధ్యక్షుడుగా గరే గురునాథ్

- **టిడిపి ఆరో వార్డు అధ్యక్షుడుగా గరే గురునాథ్**
- **పార్టీ కోసం కష్టపడిన గరే గురునాథ్ కి తగిన గుర్తింపునిచ్చిన భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాస రావు**
- **టిడిపి పార్టీ గెలుపుకోసం పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన గురునాథ్ కి తగిన గుర్తింపు.**
- **అధ్యక్షుని పదవితో ప్రజలకు,పార్టీకి, మరింత సేవచేసుకునే భాగ్యం లభించింది - గరే గురునాథ్**

**మధురవాడ,నవంబర్ 13(ప్రజాస్వరం):**

భీమిలి నియోజకవర్గం జివిఎంసి ఆరో వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గా కె వి ఆర్ క్యాటరింగ్ అధినేత గరే గురునాథ్ ను పార్టీ నియమించింది.ఇటీవల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నూతన కమిటీలను నియమించింది. ఈ నేపథ్యంలో గురువారం నాడు సింహాచలం లో మాజీ మంత్రివర్యులు ,భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు అధ్యక్షతన, చిక్కాల విజయబాబు ఆధ్వర్యంలో భీమిలి నియోజకవర్గంలో ఉన్న 1నుండి 8 వార్డులు అలాగే 98 వ వార్డుల వారిగా తెలుగుదేశం పార్టీ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఎంసి ఆరో వార్డు నూతన కమిటీలో అధ్యక్షుడుగా గరే గురునాథ్, ఉపాధ్యక్షుడిగా వరుపుల రమేష్, ప్రధాన కార్యదర్శిగా లొడగల జానకి రామ్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా బన్నరావురి ప్రసాద్ రావు, పోతిన శ్రీనివాస రావు,నొడగల రామశేఖర్, కార్యదర్శులుగా తిరుమలరాజు వర్మ, అలాబని సూరిబాబు, గిడిజాల పార్వతీశం,కోశాధికారిగా కొరగంజి సూరిబాబు లను పార్టీ నియమించింది. ఈ సందర్భంగా ఆరో వార్డు అధ్యక్షుడు గరే గురునాథ్ మాట్లాడుతూ ఆరవ అధ్యక్షుడుగా బాధ్యతలు అప్పజెప్పిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ కి, అదేవిధంగా నా భుజం తట్టి నడిపించి సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రివర్యులు, భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు, యువ నాయకులు గంట రవితేజ, చిక్కాల విజయబాబు లకు ముందుగా హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. తనపై ఎంతో నమ్మకంతో అప్పజెప్పిన పదవీ బాధ్యతలతో ప్రజలకు పార్టీకి మరింత సేవ చేసుకునే భాగ్యం లభించిందని గరే గుర్నాథ్ తెలిపారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు , గంట రవితేజ చిక్కాల విజయబాబు ల అడుగుజాడలలో నడుస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి అహర్నిశలు పాటుపడతానని అయన పేర్కొన్నారు.ఊహ తెలిసినప్పటినుండి తెలుగుదేశం పార్టీ జండా తప్ప మరో జెండా వైపు చూడకుండా తెలుగుదేశం పార్టీలోనే పార్టీ అధికారంలో ఉన్న లేనప్పటి అహర్నిశలు పనిచేస్తూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని కష్టపడిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. గత వైసిపి పాలనలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ఎన్నో ప్రజా పోరాటాలు చేసామన్నారు. వీటన్నిటినీ పార్టీ దృష్టిలో పెట్టుకొని ఈ రోజున పార్టీ ఆరోవ వార్డు అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పినందుకు పార్టీకి ఎల్లకాలం రుణపడి ఉంటానని గరే గురునాథ్ పేర్కొన్నారు. అదేవిధంగా ఇన్నాళ్లుగా నా వెన్నంటే ఉండి నాకు సహాయ సహకారాలు అందించిన ఆరో వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులందరికీ ఆయన అభినందనలు తెలిపారు.అదే సహాయ సహకారాలు ఇప్పుడు కూడా అందించి తన వెన్నంటే నిలవాలని ఆయన కోరారు.





### సిపిఎం గ్రామీణ సర్వేలను
# జయప్రదం చేయండి

- **సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి**

**వలిగొండ,నవంబర్ 13(ప్రజాస్వరం):**


యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ప్రజల ఆర్థిక సామాజిక, విద్యా,వైద్య అంశాలపై ఈనెల 13 నుండి 15 వరకు జరుగు గ్రామీణ సర్వేలకు ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు.గురువారం రోజున మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో గ్రామీణ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సిపిఎం జిల్లా కమిటీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల యొక్క ఆర్థిక మరియు సామాజిక విద్యా వైద్యం వ్యవసాయం ఉపాధి లాంటి అనేక సమస్యలపై సర్వే నిర్వహించాలని పిలుపునిచ్చిందని గ్రామాల్లో అనేక మంది పేద ప్రజలకు నేటికీ సెంటు భూమిలేదని ప్రభుత్వ విద్య,వైద్యం, ఉపాధి సక్రమంగా అందడం లేదని అనేకమంది అరకొరక జీవితాలతో ఎలాంటి ఆదాయాలు లేక ప్రైవేటు అప్పుల్ని ఆశ్రయించి వాటికి వడ్డీలు చెల్లించలేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ప్రభుత్వం 65 సంవత్సరాలు పూర్తయితేనే పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అనేకమంది 65 సంవత్సరాలు నిండకముందే చనిపోతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు ప్రభుత్వాలు ఎన్ని మారినా ప్రజల యొక్క ఆర్థిక సామాజిక స్థితిలో మారడం లేదన్నారు.గ్రామాల్లో వృత్తుల దెబ్బతిని వృత్తిదారులు, రైతులకు గిట్టుబాటు ధరలు లేక పంటలు నష్టపోయి అప్పుల్లో కూరుకుపోయి కూలీలుగా మారుతున్నారన్నారు.ఈ సమస్యలన్నిటిపై సిపిఎం సర్వే నిర్వహించి భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను రూపొందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మారబోయిన నరసింహ,సహాయ కార్యదర్శి వేముల నాగరాజు,సీనియర్ నాయకులు దొడ్డి బిక్షపతి, నాయకులు కొమ్మిడి సత్తిరెడ్డి, వడ్లకొండ శంకరయ్య మారబోయిన ముత్యాలు వడ్డెమాన్ రవి,దయ్యాల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



## ఆరూర్ గ్రామంలో ఆర్థిక సాయం అందజేసిన లింగయ్య

**వలిగొండ,నవంబర్ 13(ప్రజాస్వరం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన మర్రి గణేష్ నిరుపేద కుటుంబం కావున వారి యొక్క తల్లి మర్రి ఐలమ్మ నిన్న రాత్రి మరణించినారు వీరి యొక్క కుటుంబానికి యాదవ సంఘం అధ్యక్షులు తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షులు శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి మాజీ డైరెక్టర్ కసర బోయిన లింగయ్య యాదవ్ రూ10 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోయిలపాక చెమ్మయ్య మాజీ యాదవ్ సంగం అధ్యక్షులు మరియు అరూర్ సహకార బ్యాంకు డైరెక్టర్ ఆవుల స్వామి మాజీ వార్డు నెంబర్ ఇరటి అర్జున్ కసిరి బోయిన అంజయ్య,మర్రి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఐరాల మండల తెదేపా కన్వీనర్ గా ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్

**ఐరాల,నవంబర్ 13(ప్రజాస్వరం):**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం పరిధిలో గల సి డి ఎం కళ్యాణమండపం నందు గురువారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఐరాల మండల కన్వీనర్ ను పూతలపట్టు నియోజవర్గం శాసనసభ్యులు డాక్టర్ కలిగిరి మురళీమోహన్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఐరాల మండల హరిబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యకర్తల మధ్య ఐరాల కన్వీనర్ హరి బాబు నాయుడు ఘనంగా పూలమాలలు వేసి దుస్సాల్వతో సత్కరించారు. ఈ సందర్భంగా హరిబాబు నాయుడు మీడియాతో మాట్లాడుతూ, ఐరాల మండల పరిధిలోని నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ఎప్పటికీ రుణపడి ఉంటామని వారు తెలిపారు. తాము ఇంత ఉన్నత స్థాయికి రావడానికి కారణమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలిగిరి మురళీమోహన్ కు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ మాట్లాడుతూ 40 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక్కరు వెన్నంటే ఉండి పార్టీ అభివృద్ధి కార్యక్రమాల పట్ల అందరూ ఆకర్షితులై ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ జడ్పిటిసిలు ఎంపిటిసిలు సర్పంచులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## కాప్రా ప్రధాన రహదారికి కొత్త శోభ

- **రోడ్డు నిర్మాణం చేయించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**కాప్రా,నవంబర్ 13 (ప్రజాస్వరం):**

కాప్రా తహసీల్దార్ కార్యాలయం నుండి బొడ్రాయి వరకు ఉన్న ప్రధాన రహదారిని బీటీ రోడ్డు గా నిర్మించి ప్రయాణికులకు సౌకర్యం కల్పించారు.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక నిధులతో ఈ పనులు చేపట్టించారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి వెళ్లే ఈ రహదారి గుంతలు,గతుకులతో దయనీయ స్థితిలో ఉండటంతో భక్తులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్తీకమాసం కావడంతో భక్తుల రాకపోకలకు ఆటంకం కలుగుతోందని దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు తెలియజేయడంతో పరమేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి అధికారులను ఆదేశించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు విఠల్ నాయక్ పర్యవేక్షణలో రహదారి పనులు పూర్తయ్యాయి.దీంతో భక్తులు, ప్రజలు సౌకర్యవంతంగా ప్రయాణిస్తున్నారు. ఈ సందర్భంగా కాప్రా పట్టణ ప్రజల తరపున శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి మందుముల పరమేశ్వర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో విఠల్ నాయక్, పడమటి మల్లారెడ్డి, పబ్బతి నరేందర్ గౌడ్,పొట్టు బాబురావు, పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999